# విషయ క్రమం


| | | |
|---|---|---|
| 1. సర్పయాగం – మూలం | | 1 – 10 |
| 2. సర్పయాగం – పాఠ్యభాగ సారాంశం | – డా. బి. జయరాములు | 11 – 17 |
| 3. సర్పయాగం – కవితా విశేషాంశాలు | – డా. బి. జయరాములు | 18 – 27 |
| 4. సతీదేవి దహనం – మూలం | | 28 – 34 |
| 5. సతీదేవి దహనం – పాఠ్యభాగ సారాంశం | – ఆచార్య సాగి కమలాకర శర్మ | 35 – 41 |
| 6. సతీదేవి దహనం – కవితా విశేషాంశాలు | – ఆచార్య సాగి కమలాకర శర్మ | 42 – 48 |
| 7. సంజయ రాయబారం – మూలం | | 49 – 59 |
| 8. సంజయ రాయబారం – పాఠ్యభాగ సారాంశం | – డా. అట్టెం దత్తయ్య | 60 – 67 |
| 9. సంజయ రాయబారం – కవితా విశేషాంశాలు | – డా. అట్టెం దత్తయ్య | 68 – 75 |
| 10. ఉజ్జయినీ విశేషాలు – మూలం | | 76 – 84 |
| 11. ఉజ్జయినీ విశేషాలు – పాఠ్యభాగ సారాంశం | – డా. దహగాం సాంబమూర్తి | 85 – 90 |
| 12. ఉజ్జయినీ విశేషాలు – కవితా విశేషాంశాలు | – డా. దహగాం సాంబమూర్తి | 91 – 96 |
| 13. హంసడిభకోపాఖ్యానం – మూలం | | 97 – 105 |
| 14. హంసడిభకోపాఖ్యానం – పాఠ్యభాగ సారాంశం | – డా. సంగనభట్ల నరసయ్య | 106 – 112 |
| 15. హంసడిభకోపాఖ్యానం – కవితా విశేషాంశాలు | – డా. సంగనభట్ల నరసయ్య | 113 – 118 |
| 16. ఓరుగల్లు – మూలం | | 119 – 129 |
| 17. ఓరుగల్లు – పాఠ్యభాగ సారాంశం | – డా. యల్లంభట్ల నాగయ్య | 130 – 137 |
| 18. ఓరుగల్లు – కవితా విశేషాంశాలు | – డా. యల్లంభట్ల నాగయ్య | 138 – 145 |
| 19. గజేంద్ర మోక్షణం – మూలం | | 146 – 158 |
| 20. గజేంద్ర మోక్షణం – పాఠ్యభాగ సారాంశం | – ఆచార్య అనుమాండ్ల భూమయ్య | 159 – 163 |
| 21. గజేంద్ర మోక్షణం – కవితా విశేషాంశాలు | – ఆచార్య అనుమాండ్ల భూమయ్య | 164 – 172 |
| 22. హనుమంతుడు సీతను చూచుట – మూలం | | 173 – 180 |
| 23. హనుమంతుడు సీతను చూచుట–పాఠ్యభాగ సారాంశం | –ఆచార్య సాగి కమలాకర శర్మ | 181–187 |
| 24. హనుమంతుడు సీతను చూచుట–కవితా విశేషాంశాలు | –ఆచార్య సాగి కమలాకర శర్మ | 188–191 |
| 25. చంద్రహాస చరిత్ర – మూలం | | 192 – 200 |
| 26. చంద్రహాస చరిత్ర – పాఠ్యభాగ సారాంశం | – డా. గంద్ర లక్ష్మణ రావు | 201 – 207 |
| 27. చంద్రహాస చరిత్ర – కవితా విశేషాంశాలు | – డా. గంద్ర లక్ష్మణ రావు | 208 – 213 |
| 28. గోవ్యాఘ్ర సంవాదం – మూలం | | 214 – 222 |
| 29. గోవ్యాఘ్ర సంవాదం – పాఠ్యభాగ సారాంశం | – డా. శ్రీరంగాచార్య | 223 – 227 |
| 30. గోవ్యాఘ్ర సంవాదం – కవితా విశేషాంశాలు | – డా. శ్రీరంగాచార్య | 228 – 231 |

# సంజయ రాయబారం - పాఠ్యభాగ సారాంశం

**ఉద్దేశ్యం :**

ఒక రాయబారి రెండు పక్షాల మధ్యలో సయోధ్య కుదిర్చే ప్రయత్నంలో మాట్లాడే విధానం ముఖ్యం. తొందర, ఆవేశం పనికిరాదు. తనను పంపించిన వారి భావాన్ని స్పష్టంగా వ్యక్తీకరించగలగాలి. ఎదుటివారిని నిందించకూడదు. తమకున్న శక్తియుక్తులను కూడా అన్యాపదేశంగా చెప్పగలగాలి. ఈ విధంగా మాట్లాడే చతురత అతి కొద్దిమందికే సాధ్యం అవుతుంది. వారికి సమాధానం కూడా అంతే జాగ్రత్తగా ఇవ్వగలగాలి. 'సంజయ రాయబారం' పాఠం ఈ విషయాలను తెలుసుకోవడానికి ఉద్దేశించబడింది.

**ప్రస్తావన :**

ఈ పాఠ్యాంశం ఆంధ్ర మహాభారతంలోనిది. తెలుగు మహాభారతం పద్దెనిమిది పర్వాల ఇతిహాసం. దీనికి మూలం సంస్కృత మహాభారతం. రాసినవారు వేదవ్యాస మహర్షి. దీనిని కవిత్రయం (నన్నయ, తిక్కన, ఎఱ్ఱనలు) తెనిగించారు. వీరిలో నన్నయ రెండున్నర పర్వాలు, తిక్కన పదిహేను పర్వాలు, ఎర్రన అరణ్య పర్వాన్ని అనువదించారు. తిక్కన అనువదించిన పర్వాలలో ఒకటైన ఉద్యోగ పర్వంలోనిది ఈ సంజయ రాయబారం. 'ఉద్యోగం' పదానికి 'ప్రయత్నం' అనే అర్థం కూడా ఉంది. ఇందులో యుద్ధాన్ని మాన్పించడం కోసం చేసిన ప్రయత్నం, యుద్ధం చేయడం కోసం చేసిన ప్రయత్నాలు రెండు కనిపిస్తాయి.

రాయబారం అంటే రెండు వర్గాల మధ్యలో సంధి చేయడం. భిన్న వర్గాల మధ్యలో సయోధ్యకై చేసే ప్రయత్నం. రాజు పంపించే సమాచారం అనే వేరు వేరు అర్థాలున్నాయి. మహాభారతంలో రాయబారాలకు విశిష్టమైన స్థానం ఉంది. సంజయ రాయబారం, శ్రీకృష్ణ రాయబారాలు ఇంకా ప్రత్యేకమైనవి. "సంజయ రాయబారం" అనే పాఠ్యభాగం కవి బ్రహ్మ, ఉభయ కవి మిత్రుడుగా గుర్తింపు పొందిన తిక్కనామాత్యుని కలం నుండి వెలువడింది.

**పాఠ్యభాగ నేపథ్యం :**

మహాభారతం వివిధ రకాల ఆలోచనలు గల వ్యక్తులకు వివిధ రకాలుగా కనిపిస్తుంది. భారతం ఒక గ్రంథంగానే కనిపిస్తున్నప్పటికి అది అనేక శాస్త్రాల సమ్మేళనం. అందుకే నన్నయ - **"ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని, యధ్యాత్మవిధులు వేదాంతమనియు, నీతి విచక్షణుల్ నీతి శాస్త్రంబని..."** (భారతం, ఆది. 1.32) అనే పద్యం ద్వారా వివరించారు. ధర్మతత్త్వజ్ఞులు, ఆధ్యాత్మికవేత్తలు, నీతివిచక్షణులు, కవులు, లాక్షణికులు, ఐతిహాసికులు, పౌరాణికులు మొదలైన